

# అన్యాయం

డి. హారనాద్ రెడ్డి

ఆపరేషన్ థియేటరు సినిమా సెట్టింగులా అందంగా వుంది. తుడిచిన అద్దంలా శుభ్రంగా వుంది. కల్లాకపటం తేలీని మనసులా నీటుగా వుంది.

ఆ థియేటరు మధ్యలో కాళ్లూ చేతులేని స్టెయిన్‌లెస్ స్టీలు బల్ల వుంది. ఆ బల్ల మనిషి పడుకోడానికి సరిపోతుంది. ఆ బల్ల నడుం లేని పిల్ల సర్కసు చేసేటట్టుగా కావల్సిన ఏంగిల్లో తిరుగుతుంది. కావల్సిన ఏంగిల్లో ముడుచుకుంటుంది.

ఆ పక్కనే అద్దాల బల్ల వుంది ఆ బల్లకు నాలుగు కాళ్ళూ, నాలుగు చక్రాలు వున్నాయి ఆ బల్ల మీద తెల్లటి గుడ్డ పరిచి వుంది. ఆ గుడ్డ మీద కలవాళ్ళ

అధికారంలా కత్తులూ, కటారులూ వున్నాయి. అవి జిగ్‌జిగ్‌మని అధికారుల జులుంలా మెరుస్తున్నాయి.

థియేటర్లోకి కొండయ్యను స్ట్రెచ్చర్ మీద తీసుకు రాలేదు. మోసుకొని కూడా తీసుకు రాలేదు. నడిపించే తీసుకు వచ్చేరు

కాని కొండయ్య ద్వారం దగ్గరే నిలుచుండి పోయేడు.

కొండయ్య ముప్పై అయిదు ఏళ్ళ వయసుతో, అరవై కేజీల ఒళ్లుతో, తెల్లటి పంచిలో నల్లటి ఒళ్ళుతో, గజగజ ఒణుకుతో చేతులు కట్టుకొని నరక ద్వారం దగ్గర నించున్నట్టుగా నిలుచుండి పోయేడు

అతనికి తొడల దగ్గర చిన్న ఆపరేషను చేయాల్సి వుంది. కాని అదేదో పెద్ద ఆపరేషనను కొని, పెద్ద భయపడి పోతున్నాడు కొండయ్య.

భయపడ్తున్న కొండయ్యను నవ్వుతూ బల్ల మీదకు ఆహ్వానించేడు రామారావు.

రామారావు డాక్టరు.

ఆ డాక్టరే సర్జను. ఆ డాక్టరిదే ఆపరేషను థియేటరు దానికి ఆ కొని వున్న ఆసుపత్రంతా అతనిదే! పేషంట్లు యిచ్చే ఫీజులు అతనికే! కంపౌండరు, నర్సులు, పాకీవాళ్లు అంతా అతని దగ్గర పనిచేస్తున్న వాళ్ళే!

డాక్టరు ఆహ్వానాన్ని తిరస్కరించలేక, తిరస్కరిస్తే రోగం కుదర్దు గనక ఆ బల్ల దగ్గర కెళ్ళేడు. వెళ్ళి ఆ బల్లను చూసి శవపేటికను చూసినట్టుగా జడుసుకున్నాడు

ఆ బల్ల ఎంత మందికి ప్రాణాలు పోసిందో ...? ఎంత మంది ప్రాణాలు తీసిందో ...!!

బల్ల చుట్టూ డాక్టరూ, కంపౌండరూ, ఒక తెల నర్సూ, ఒక నల్ల నర్సూ వున్నారు వాళ్ళ బట్టలు తెల్లగా వున్నాయి. వాళ్ళ మూతులకు తెల్లటి గుడ్డలున్నాయి. వాళ్ళ చేతులకు తెల్లటి గ్లౌజులున్నాయి.

''పడుకొండి'' అంది తెల్ల నర్సు.

పడుకున్నాడు కొండయ్య.

''భయపడకండి'' అంది నల్ల నర్సు.

భయపడుతున్నాడు కొండయ్య.

కొండయ్యకు ఆపరేషను చేయాల్సిన భాగం మీదకు కంపౌండరు చక్రాల మీద పోజుగా నించున్న లైటుని తీసుకొచ్చి, ఫోకస్ చేశాడు. ఆ లైటు ఎటు బడితే అటు తిరగ్గలదు. ఆ లైటు డయామీటరు అడుగున్నర వుంటుంది.

నల్లనర్సు అతని నల్లటి కాళ్ళమీదున్న ఆ ఒక్క తెల్ల పంచినీ విప్పేసింది.

కొండయ్యకు చచ్చినంత సిగ్గేసింది. థియేటరు చీకటిగా వుంటే సిగ్గు తగ్గుతుందేమోనని కళ్ళు రెండు చేతుల్తో మూసేసుకున్నాడు.

కంపౌండరు ఆ రెండు చేతుల్నీ కళ్ళ మీంచి తీసేసి గుండెల మీద వేసేడు.

నర్సు గుండెల మీద కాదు—

కొండయ్య గుండెల మీదే!

కొండయ్య గుండె అదురుకు. గుండె మీదున్న కొండయ్య చేతులు బెదురుతున్నాయి.

అతని చేతులు మీద తెల్లటి గుడ్డ కప్పింది తెల్లనర్సు.

"నీకేమైనా బాధగా వున్నా, ఏమైనా చెప్పాలనిపించినా నోటితో చెప్పు. కాని చేతుల్తో చెప్పకు. చేతులు గుండె మీంచి తీయకు పొరపాటున లేవకు జాగ్రత్తగా వుండాలి. అర్థమయిందా?" అన్నాడు డాక్టరు.

కాని ఏ క్షణంలో చేతులు 'పొజిషన్' నుంచి తీసేస్తానేమో యని, గభాల్న లేచి పోతానేమో యని భయపడుతున్నాడు కొండయ్య.

జరిగే ఆపరేషన్ కనిపించకుండా కొండయ్య నడుందగ్గర చిన్నతెర ఎరేంజ్ చేశాడు కంపౌండరు. కొండయ్య కళ్లు తెరచి చూశాడు. డాక్టరు తలకాయ, తెల్ల నర్సుజుట్టు ముడి తప్ప మరేం కనిపించ లేదు.

"ఇప్పుడు నెమ్మదిగా, తిరుము ఇంజక్షన్ ఇస్తాను. కంగారు పడకండి" అన్నాడు డాక్టరు.

"అబ్బే! కంగారెందుకు పడతానండీ" —కంగారు పడిపోతున్నాడు కొండయ్య కళ్ళు గట్టిగా మూసేసుకున్నాడు.

**తియ్యని మాటలతో మోసాన్ని నిజంగా సృష్టించే మహనీయుల కబంధహస్తాలలోనే నలిగి, నశించిపోతారు—ఎప్పుడూ అన్యాయాలను క్షమిం చేస్తూ మనుగడ సాగించే అమాయకులు.**

ఇంజక్షన్ ఇస్తుంటే కొండయ్యకు అంత బాధ కలగలేదు గాని, కల్గుతున్నది 'భయం'.

"నీ పేరు కొండయ్య కదూ!"—అతని పేరు కొండయ్యని తెలిసే అడిగేడు డాక్టరు రామారావు.

"అవునండి"

"ఏంపని చేస్తుంటావు?"

"నా పనేటా? సూడండీ! మీరు డాపేర్లు మనుషుల్ని కోస్తారు. కోసి మరామత్తు సేత్తారు. సేసి కోసిన సరీరాన్ని అతికిం

చేత్తారు. నానూ అంతేనండి. మీలాగే కొసేత్తాను అతికించేత్తాను. ఏటి? మనుషుల్ని కాదండీ ప్లేట్లుని. పైపుల్నిని'' అని అందామనుకొని అనలేక 'వెల్డరునండి' అన్నాడు.

''కొండయ్యా: మీ కంపెనీలో మెడికల్ ఫెసిలిటీసు — అంటే వైద్య సదుపాయాలు బాగుంటాయి కదూ?'

''అవునండి కాని డాట్రుబాబూ అది మూన్నాళ్ళ ముచ్చటమాత్రవేనండీ.''

''అదేం?''

''అదేనండి. వచ్చేనెల కానించి వెధవ 'ఇయ్యస్సయ్య ఆస్పత్రే' మాకు గతండి''

ఇ. యస్ ఐ (ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్సు కార్పొరేషన్) పారిశ్రామిక ఉద్యోగుల సౌకర్యార్థం ఉద్దేశించబడిన చట్టబద్ధమైన సాంఘిక భద్రతా పథకమని ఇ యస్ ఐ. రీజనల్ డైరక్టరు డైరక్టుగా హైదరాబాదునుంచి కొండయ్య దగ్గరొచ్చి నచ్చజెప్పినా 'నా నమ్మను' అని ముఖంమీదే అనేస్తాడు కొండయ్య.

''అలాగా. అయితే ఇ. యస్. ఐ. ఆస్పత్రి మంచిదికాదా?''

''ఏటీ డాట్రూ! తెల్సేఅడుగుతూండా! తెలవక అడుగుతూండా?'' చేతుల్తో బుర్ర గోక్కుందా మనిపించింది కొండయ్యకి. కాని చేతులు కదపగూడదుగా! అంచేత ఆ ఉద్దేశం విరమించుకొన్నాడు.

''అదేటండీ' అలాగంటారు! ఇంత వర్కా మా కిష్టవొచ్చిన డాట్రుకాడ వచ్చినట్టుగా వైజ్జిం తీసుకుంటున్నానండి. మా డాట్రు వరమగారు కూడా మా రాజండి. ఆ బాబుకి చేతులెత్తి మొక్కాల. ఆ బాబు రోగవొచ్చి నోళ్ళందర్నీ ఎంచక్కా సూస్తాడు. ఆబాబుకి చేతగాకపోతే ఫెసలిష్టులు ఏదో అంటారు సూశేరా అదే మీ లాంటోళ్ళకాడికిపంపుతాడు సూడండీ తమరు నాప్రీసన్‌కి రెండొందలజాతా దన్నాడు. నాను సరేనన్నాను. మీరు మూడొంద లవుతాదన్నా నాను సరేనంతాను. ఎందుకెరికాండి. తవరు డబ్బు ముట్టినట్టు రసీదు ఇచ్చేత్తారు కదేటి! ఆ రసీదు మావు కంపెనీకి సూపిస్తే మావు రోగానికి ఖర్చు పెట్టిన డబ్బంతా-ఎంతయినా- ఇచ్చేత్తాదండి కంపెనీ. అంటే ఏటన్నా మాటా మంచి వైజ్జం దొరికేనాది. ఖర్చెట్టిన డబ్బొచ్చీసినాది కాదండీ .. డాట్రుబాబూ మీ కిదంతా తెలవదంటే నా నమ్మనండి.''

డాక్టరు పైకి నవ్వేరు గాబట్టి కొండయ్యకు నవ్వు వినిపించింది.

నర్సులు నవ్వగూడదు కాబట్టి కొండయ్యకు వాళ్ళనవ్వులు వినిపించలేదు

'డాట్రుబాబుగారి ముఖం సూత్తేనే మాటాడ్డానికి భయవేసింది- అలాంటిది నాతో డాట్రు డాట్రుతోనే నాను ఎన్నాళ్లో ఎరుగున మనుసుల్లాగా మాటాడేసు కుంటున్నావేటి? ఇపుడు నాకంత భయంవేయదం లేదేటి?... అసలందుకనే వో డాట్రు

బాబు నన్ను మాటల్లో పెడ్తూంటః....అరె తన్నదియ్యా. అందుకే అళ్లని డాచేర్ల న్నారు మరి.'

"అదంతే నా క్కొద్దిగా తెల్సునుకో• కాని యీ. యస్. ఐ. మంచిది కాదని మాత్రం తెలీదు."

''అదేం ఈ యస్పయ్యండి దరిద్రం. దానిమీద మన దరమానుపత్రి నయం."

''ఆహా॥''

''ఔనండి. దానిసంగతి నాకు బాగెరిక. నాకు ఇంతకుముందు ఏంజేసిన ప్రయివేటు కంపెనిలో యీ యస్పయ్యి ఆనుపత్రం చేటో మా బాగా అనుబవండి. అక్కడ ఎలాంటి జబ్బుకైనా రంగునీళ్ళు ఏ పీసీ మాత్రలూవండి అ దీ సీ ఆటికొనం దూటీకి పెంచెట్టి పొద్దల్లా లైనులో విల బొవి ఏడిగా పులుకాయల పగోడికైనా వద్దండి ఆ వెధ వాసుపత్రి''

''ఛఛ! మరంత ఘోరంగా వుంటాద టయ్యా బాబూ''

''మరేటండి. ఆ రంగునీళ్ల ఆ మాత్రలూ మింగి జబ్బు మీద జబ్బు తెచ్చుకోడవేం నండి అంతోటి భాగ్యానికీ మా జీకంలో నూటికి న్నాలూపాయలు చొప్పున కోసేతారండి అంచే నాకాద పది రూపాయల్దాక కోసేత్తారన్నమాట! (తవరు నవ్వు కోపేత్తున్నారు) ఘోరవే కదండే.''

''ఘోరవేఁమరి''

''దాత్రు బాబూ! ఇందులోన మరో పెద్ద లిటిగేషనుందండి '

''లిటిగేషనా!''

"అవునండి కనీసం అయిదొందలు జీతం తెచ్చుకుంటున్నోళ్ళు. ఆఫీసర్లూ. యీ యస్యయ్యి ఆసువత్రి కెళ్ళనక్కర్లేదటండి. అళ్లు మామూలుగానే తవరు లాంటోళ్ళు కాడకొచ్చి మంచి వైజం తీసుకోవచ్చు నటండి. సూడండి తేడా ఆపీసేర్లే మనుసులు మావు(మనుసులం కాదు. కూలాడుకో నాయం ఆపీసర్కో-

అన్ నోన్ లైఫ్

* "నిజం చెప్పండి....మీ మొగవాళ్ళు ఎక్కువ మాట్లాడే స్త్రీలనే ప్రేమిస్తారా?....లేక రెండో రకం స్త్రీలను కూడా ప్రేమిస్తారా?" అన్నది భార్య.

"రెండో రకమా? వాళ్ళెవరో నేను ఎరగను. ఎప్పుడు విన లేదు కూడాను!" అన్నాడు భర్త.

నాయం. చిన్న జీతగాడికో నాయం. పెద్ద జీతగాడికో నాయం అసలాళ్లు మా మీదే టండి ఎక్కువ పొడి చేసేది? డిజైను ఇంజినీరు బాబు ఏవిటో నాలుగు పుత్త రాలు ముందును పదేసుకొని డిజైను సేసేసి డ్రాయింగులు గీయించేసి మా ప్రోడక్షను డిపార్టుమెంటు మెడకిసిరే త్తాడు. ఆట్నా మా ఫోరుమేన్ అందు కొని మాకాడ కొట్టుకొని పారొత్తాడు. ఆ డ్రాయింగుల్లో నున్నట్టు సేసేయమం తాడు. నేసేయమని పూర్తిగా చెప్పగుం డానే మరెక్కడుకో పరుగులెత్తాడు. అదేటోగానండి డ్రాటు బాబో మా ఫోరు మెన్ డూటీలోవున్నంత సేపూ అలా కొంపలు మునిగి పోతున్నట్టు ఒకటే పరుగులు లెత్తుంటాడండి. ఇక ఆ పదేసిన డ్రాయింగులు మాకర్థం కావండి. అస లాళ్ళకి అర్థమైతేకదేటి? నాలుగ్గజాలు పొడవు. రెండంగుళాల డయామీటరున్న పైపు మద్దెలో ప్లేటుపెట్టి ఎల్డింగు చేశే యాలట? ఎలా సేత్తావండి చెప్పండి. పైపుకన్నం పెద్దదికాదు. పైపు సయిజూ చిన్నదికాదు. అలాటప్పుడు ఎల్డింగు ఎలా వీలవుద్దో చెప్పండి. మాకేమైనా మాయలూ మంత్రాలొచ్చను కుంతున్నారేటో ఆఫీ సరు బాబులు మరి ఆలోచ్చిసేస్తే తెలద్ది దాన్ని సంగతి ఇలా ఒకటె కాదండీ. ప్రతీ దినూ. అన్ని ఎందుకూ పనికిరాని డ్రాయింగులునూ, పనికిరాని సూత్రపవయి జింగులనూ గమ్మత్తు చూడండి డ్రాటు గారూ! ఆకరికి మావే చెలుతావండి. ప్లేటుని ఎల్డు చేయాలంటే పైపునుకోయా లనో, అదనో ఇదనో''

''భలే వాడివయ్యా కొండయ్యా.'' నవ్వేరు రామారావు.

రామారావు నవ్వేటప్పుడుకూడా రామా రావు చేతిలోని కత్తులు కదుల్తునేవున్నాయి.

''ఇంతకీ అసలు విషయం వదిలేశావు. అది చెప్పు మరి''

''ఏటి చెప్పాలండి మా కుక్కపాట్లు? సూడండి. ఆఫీసర్లకీ మాకూ దర్జాల్లో, జీతంలో తేడా వుండొచ్చుగానండీ కళ్ళు కాళ్ళు ఆళ్ళకున్నట్టే మాకు వుంటాయి. బతుకు మీద ఆశ ఆళ్ళకున్నట్టే మాకూ వుంటుంది. ఆళ్ల రక్తం ఎర్రగున్నట్టే మా రక్తం ఎర్రగుంటాంది. ఆళ్ళ కొచ్చే రోగాలు మాకొచ్చేరోగాలు ఒకే లాగుం టాయి. కావి వైజ్జం ఆళ్లకోలాగుండాల? ఆళ్ళకి ఖరీదైన వయిజ్జం మాకు దిక్కు మాలిన యియస్సయ్యియ్యి వయిజ్జం, అద టండీ నాయం?''


''న్యాయం కాదు''

''మాకు నాయం చూశేవాళ్లు ఒవులు న్నారు చెప్పండి.

''ఎవరో ఎందుకూ, మీరంతా కలిసి కట్టుగా ఈ. యస్. ఐ. లో చేరమని చెప్పండి''

''ఎవల్తోవి? సూడండి డ్రాటు బాబు.

నేను మాత్రం ఏం చెయ్యను చెప్పండి! బావ పత్రికా ఎడిటరు కదా అని మా తమ్ముళ్ళు, చెల్లెళ్ళు తలా ఒక కథా రాసిచ్చారు మా పత్రికలో ప్రచురించమని.




మేం సదువుకోనేదు. మాకు ఒళ్లొంచి రక్తం కక్కడం తెల్సు. మాకు గొడ్డులా బాదలు పడ్డం తెల్సు. కాని ఆ బాదల్నించి తప్పుకోడం మాకు తెల్దు. అందుకే ఎవుడో సదువుకున్నోన్ని. అన్నీ తెల్సినోన్ని. 'మా కన్నెయం జరిగేటప్పుడు ఆదుకోరా కొడకా' అని మావుఁ పిలబెడ్తాం నీవే మాకు పెసిడెంటువీ. దేవుడివీ అంటాం''

''అంటే యూనియన్ లీడరేనా?''

''అవునండీ''

''అయితే ఈ విషయంలో ఆతనే వఁటాడు?''

''ఆదేటంటాడండి. ఆడొక జిత్తుల మారి లంజకొడుకు-ఛమించండి డాక్టరుబాబూ నాకావేశరం వస్తే నోరుతిన్న గెల్దు''

''పర్లేదు. చెప్పు-చెప్పు ఆ 'లంజకొడుకు' నకజిత్తులు ''

కొండయ్యకు డాక్టరు 'లంజకొడుకు' అనడం ముచ్చటేసింది.

''ప్రెసిడెంటుగాడిది వూరు ఇక్కడ కాదు. ఉద్యోగం మా కంపినీలో కాదు.''

''సరి!''

"ఇనండి మరి. ఆడికొ వూరూ, వుద్యోగనంటూ ఏవీఁ లేవండి. ఇలాగే మన ఆంధ్ర దేశంలో రెండు మూడు కంపెనీల్లో పెసిడెంటు గిరి ఎలగబెడ్తున్నా డండి. అడు మొట్టమొదట కమ్యూనిష్టట. ఆ యెనక నాలుగు పార్టీలు మారి నాలుగు మేడలు కట్టేడట. ఇపుడు ఇందిరమ్మ కాంగిరేసు బలంగా వున్నాది గనక ఇపుడు ఇందిరమ్మ కాంగిరేసట .. డాట్రు బాబూ! ఆడి రుబ్బురోలు మొహం సూడగానే తెలుత్తాదండి అడు మాయదారి లంజ కొడుకని. నాలుగు కంపెనీల్లో అనుబవం, మాయా వున్నాయి గదాన్జెప్పి మావుఁ పెసిడెంటుగా ఎట్టుకుంటే ఆ లంజకొడుకు ఆ అనుబవాలు, మాయలూ మా మీద గుమ్మరిత్తున్నాడండి...."

డాక్టరు నవ్వేడు.

"....సూడండి డాట్రు బాబూ! యూని యను తప్పుకోవాలే గాని—తప్పుకుంటే యూనియనెయేటి, మేనేజిమెంటు సేసే అన్నేయాలేటి —ఏదీ మమ్మల్నేటీ సేయ లేవు యూనియను పేరు సెబితే మామీద ఈగలు, దోమలు కూడా వాల్నివు ఎన్నో కంపెనీల్లో ఆ కంపెనీ యూనియన్లు కోర్టు కెక్కి స్ట్రైకు మీద స్ట్రైకు తెచ్చి ఆకరికి నెగ్గేయంట. కొన్ని మంచి కంపెనీల్లోనైతే యూనియను, మానేజిమెంటు కల్సి యాయప్పుడ్యు వచ్చని పోరాడి నెగ్గేయండి. అయితే మిరెందుకు కోర్టుకెక్కి సాధించ కూడదంటారు? నాకెరిక! కాని డాట్రు బాబూ! మావొక అతుక్కు తిన్న కంపెనీ మా కంపెనీ మానేజిమెంటు పెద్ద దొంగల ముటా. ఆ దొంగల ముటాకు మా యూని యను వంత పాట."

"దొంగల ముటా! వంత పాట!.... ఏఁవిటయ్యా పాట? నాకర్థం కావడం లేదు?"

"మీకర్థం కాదండి. మీకర్థం కావా లంటే జరిగిన బాగోతం సెప్పాలండి."

"చెప్పు-చెప్పు. ఆ 'బాగోతం'.

కొండయ్యకు ఏదో ఆపరేషను చేస్తు న్నట్టు తెల్సు గాబట్టి ఏదో చేస్తున్నట్టు వుండిగాని అతనికి బాధ, భయం అని పించడం లేదు. అయినా కళ్లు తెరవలేదు. కళ్లు తెరవదల్చుకోలేదు.

"సూడండి! ఆ మద్దెన ఏ గోడల మీద సూపినా ఏ రోడ్ల మీద సూపినా 'కార్మి కుల్ని గాడిదలన్న మానేజింగు డయిరెక్టరు హరిహరన్ నశించాలి! క్షమాపణ చెప్పు కోవాలి!' అని ఇంతేసి అచ్చరాలు-(అని చేతులెత్తి చూపించబోతుంటే కంపౌండరు హెచ్చరించేడు) తమరు సూళ్ళేదా?"

"అవునౌను. చూసేను. దాని గురించి మీరు సమ్మె చేసేరు గదూ? అప్పుడు ఆ సమ్మె ఏమయ్యిందీ? హరిహరన్ క్షమా పణ చెప్పుకున్నాడా?"

"అయితే తమరుకి ఆ సమ్మె గురించి బొత్తిగా ఏటీ తెల్దన్న మాట! యం. డి. గాడు (మేనేజింగు డైరక్టరు) ఆడెక్కడ

చ్చేమావన సెప్పుకుంతాడండి. ఇలా టాటిల్లో ఆడి తల తెల్లగా పండిపోయి నుదురు పెరిగి పోనాదండి.''

''ఇంతకీ యం. డీ. మిమ్మల్ని గాడిద లెందుకన్నాడు?''

''ఏ లంజకొడుకనగల్గండి మమ్మల్ని గాడిదలని ''

"మరి?''

''ఇనండి మరి! ఇదంతా రాజకీయల బాగోతవండి. యమ్‌డీకి పర్సనలాఫీసరు రామన్‌కి బొత్తిగా పడదండి. ఎందుకు పడదంటే ఆడూ దొంగే! సూడండి ఇంగిలీసు సినిమాల్లోను....''

''ఇంగ్లీషు సినిమాలు చూస్తావేంటి?''

''నాకు తెలుగు సిన్మాలంటే తల నొప్పండి ఇందీ అంటే బోరండి.... అంచేత ఒక్క ఇంగిలీసు సినిమాలే సూత్తానండి. నాకు సోపియాలారనన్నా, గెగరీ పెక్కు అన్నా సెడ్డ ఇష్టవండి— అదలా ఒగ్గండి. సూడండి ఈ మద్దె నొచ్చిన ఇంగిలీసు సినిమాల్లోను నల్లురెదు గురు కలిసి డబ్బునో, బంగారాన్నో దొంగలించి ఆ కారున-అదంతా ఒక్కడే కొట్టేద్దామని ఆళ్ళోను ఆళ్ళు కొట్టేసు కుంతారు. అలాంటి కీచులాటేనండీ అళ్ళిద్ద ర్దీను. అంచేత యమ్‌డీని ఎలాగైనా దెబ్బ తీయాలంటొప్పి రామన్‌గాడు మా యూని యను పెసిడెంటుని వాడుకున్నాడండి.... పది వేలు లంచం గూడా ఇచ్చేడటండి! ఆణ్ణి గద్దె దింపిస్తే మరో పదివేలు లంచం ఇత్తానన్నాడటండి. లంచగొండి లంజ కొడకు "

''ఏంవిటీ? రామన్ లంచగొండా?''

''అయ్యో! మీకు తెల్దేటండి. ఆడు లంచం గుంజడంలో నెంబరు వన్ను... మా కంపినీలో సగం మందికి పైగా ఆడికి లంచం గట్టి ఉద్దోగాలు తెచ్చుకున్నోళ్ళే నండి. ఇంత సెప్పేక మీకాడ దాపరిక వెందుకండి. నాను కూడా ఆ పట్ట బుర్ర లంజకొడుక్కి లంచం గట్టనదే పనవ్వ లేదండి."

''అలాగా.''

## ప్రాస్...క్వొషన్

- "భార్యను హత్య చేశావనే నీమీది అభియోగం విషయంలో ఏం చెప్తావు?" అన్నాడు జడ్జి.

"ఆ అభియోగం సర్వాబద్ధం సార్! ఆమె నా భార్య కానే కాదు!" అన్నాడు అపరాధి.

''మరేటండి. ఇంతకీ అసలు సంగతి ఒగ్గేసాం. ఎంతవర్కూ సెప్పానండీ?''

''రామన్ లంచం తినిపించి మీ ప్రెసిడెంటుని బుట్టలో వేసుకున్నాడనీ.''


''ఆఁ! బుట్టలో ఏసుకున్నాడా? ఈ సంగతంతా పచ్చులం మాకు తెల్దండి. ఇక పెసిడెంటు లంజకొడుకు ఆంబోతులా మా మీద పడ్డాడండి. ఏవో పది డిమాండ్లు అని జెప్పి—అవి మానేజిమెంటు ఇవ్వకపోతే సమ్మె సేద్దామని తలొక్కాడ ఐదేసి రూపాయలు వసూలు సేసేడండి. వసూలు సేసిన సొమ్ము పదులు కాదు, వందలు కాదు. వేలండి. రెండు వేలు. ఆ పది డిమాండుల్లోనూ సచ్చి గింజుకున్నా ఒక్కటీ కూడా ఇవ్వనసేలిందండి మానేజిమెంటు. దాంతో పెసిడెంటు మాకు క్రిరెక్కించేడండి.... మానేజిమెంటు మీద కసి. సమ్మె మీద సర్దా కల్గించేడండి. నిజవు డాక్టరు బాబూ! అపుడు సమ్మె సేసే వర్కూ కాళ్ళు నిల బడేవి కావనుకోండి. అదలా ఒగ్గండి ఓ రోజు ఏటయ్యిందెరికాండీ—'ఒక వర్కరు యమ్‌డీ కారుకడ్డంగా వచ్చేడనీ, ఆ వర్కర్ని యమ్‌డీ కళ్ళు కనబడవురా గాడిదా' అనన్నాడనీ, పక్కనే వున్న మరో ముగ్గురు వర్కర్లు 'అదేటండీ అలా గంతారంటే, 'అవున్రా మీరంతా గాడిదలంటాను, ఏటి సేత్తారెస్' అన్నాడనీ, కంపెనీ-కంపెనీ అంతా పెసిడెంటుగాడి పాపంలా పొక్కిపోనాదండి ''

''అలాగా.''

''అవునండి. అప్పటికే మా నేజిమెంటు మీద కసిగా, కోపంగా వుడికి పోతున్నావేమో—దాంతో మాకు అరికాలి మంటలు నెత్తి కెక్కేయండి. మా కార్మికులంతా నాగుల్లా బుసలు కొట్టేరండి. నిప్పురవ్వల్లా రుసరుసలాడి పోయేరండి. ఆ రోజు ఒవులువీ పనిసేయడం మానేసి పైకొచ్చేసినావండి. మహా అరిజంటుగా జనరలుబాడీ మీటింగు ఎట్టి 'యమ్‌డీ గాడు ఆంధ్రుల్ని గాడిదలన్నందుకు చ్చెమాపణ సెప్పుకోవాలనీ, అప్పటిదాకా ఆపకుండా సమ్మె సేత్తావఁనీ - మాసేత చప్పట్లు కొట్టించుకొని సమ్మెను 'డికిలేరు' సేశేసినాడండి పెసిడెంటు లంజకొడుకు. గమత్తేటంటే డాక్టరు బాబూ! యమ్‌డీ ఒవుర్ని ఇంతకీ గాడిదలన్నదీ మాకు తెల్దు. తెల్సుకుందామన్న అయిడియా కూడా తట్టనేదు.... అభిమానం, ఆవేసాలూ వుంతాయి. కాని . ఆలోసించడం, అడుగు ఎనక్కెయ్యడం మాకు తెల్దు. అణ్ని నంపేద్దావంటే నంపేయడవేఁ! అణ్ని పూజిద్దావంటే ఆకాశాని కెత్తేయడవేఁ! అదండి మా తంతు . అందుకే గదండీ కల్లా కపటం లేని మమ్మల్ని తోలుబొమ్మల్ని సేసి నాయకులనోళ్ళు మమ్మల్ని ఆళ్ళ సోర్దాలకు బలి సేత్తున్నారు.''

''ఆ మాట నిజవేఁ.''

''ఆఁ మావుఁ సమ్మె మొదలెట్టేవని




సెప్పేను గదండీ! వర్కర్లనంతా నూటికి నూరుపాళ్ళు డూటీ కెళ్ళడం మానేశా వండి. ఆడోళ్ల సమ్మెలో దూర్లేదు గానండీ తక్కినోళ్ళంతా ఒక మాట మీద-ఒక తాటి మీద నిలబడ్డావండి."

"మీ కంపెనీలో ఆడపిల్లలున్నా రటయ్యా?"

"అయ్య బాబోయ్! ఆళ్ళు లేకపోడవే టండి. ఆళ్ళు లేకుండా ఏ కంపెనీ వుంది సెప్పండి. మా కంపినీలో కనీసం ముప్పై మందుంటారండి. అంతా వయస్సుతో కొవ్వెక్కిన ఆడపిల్లలేనండి. అంతా అప్పుడే పెళ్ళయినోళ్ళూ, ఇంకా పెళ్ళి కావల్సినోళ్ళూనండి! పెళ్ళి కావల్సినోళ్ళే బోల్డు మందున్నారండి."

"అబ్బ! అంత మంది ఉద్యోగాలు చేస్తున్నారన్న మాట?"

"సేయక ఏటి సేత్తారు సెప్పండీ? ఆడపిల్లలు ఏ ముగ్గురో నల్గురో వూసు పోక ఉద్యోగాలు సేతున్నారేమో గాని తక్కినోళ్ళంతా ఇంటిలో సరిగా గడవకే ఉద్యోగాలు సేత్తున్నారంటానండి .. లేకుంటే ఏ అప్మా బాబూ ఆడపిల్లల్ని ఇంట్లోంచి ఎందుకు పైకి రానిత్తారు?.... నన్నడిగితే రానీయగూడదంటానండి."

"అదేంటయ్యా! అలాగంటావు ఈ ఇరవయ్యో శతాబ్దంలో కూడాను."

"డాన్టు బాబూ! ఎన్ని శతాబ్దాలు కానీవ్వండి మగాడి ఇనప్పాదల కింద పువ్వులా పిప్పయి పోవలసిందేనండి - ఆడది అం!"

''ఏ విఁటోయ్—కవిత్వం చెబు తున్నావు?''

''నాబోటి ముండాకొడుక్కి కవిత్తాలేటి గాని—నాను సెప్పింది అచ్చరాలా నిజ వండి. అలా కాపోతే ఏ ఆడపిల్ల శీలం దాచుకోగల్గింది సెప్పండి మా కంపెనీలో? ఆకరికి అరవయ్యేళ్ళ ముసలిడొక్కు ఆపీసరు లంజాకొడుకిల్ని కూడానూ-ఉద్దోగాని కొచ్చే పరాయి ఆడది విలాసినండి. ఆ లఁజకొడుకుల్కి ఆంతేపి కూతుర్లున్నారనీ-అళ్ళు కూడా తన కూతుళ్ళాఁటోళ్లోననీ గ్నానం ఎందుకుండదోనండి! మా కంపెనీలో ఆడపిల్లల్కి ఉజ్జోగం ఎలాటిదంటే—పెద్ద పెద్ద మొసళ్ళున్న చెఱువులోకి త్నానానికి ఎళ్లడం లాంటిదండి.... డాట్రు బాబూ! నర్కాన్నోడు రెండు పేతుల్తోనూ బోల్డు బంతుల్ని ఆండిచేటట్టు మాటమాటకీ ఆడపిల్లల్ని డిపార్టుమంటులు మార్సేత్తుంటారండి. ఎందుకు మార్సేత్తుంటారనేది రకరకాల రుచులు కోసమనీ తమఁరుకి ఏరే సెప్పక్కాల్లేదనుకుంతాను. ఇక ముందల కంపినీలో ఆడగుఁటక్కి, మా కంపినీలో ఆడగుంటక్కి ఇఁక తేడా ఏటి? సెప్పండి. అంసేత ఆ బొమ్మలు సమ్మెతో తల దూర్చలేదండి. పోనీ ఆలు తలదూరుద్దామన్నా ఆ లంజ కొడుకులు దూరనిత్తారేటి? తిన్నగా అమ్మాయిల ఇళ్ళకి జీపుల్ని, రిజరు పోలీసుల్ని పంపి మరి కంపినీకిరప్పించుకొని కామ.... సెసె-! ఆకరికి గమత్తేటంటే డాట్రు బాబూ! ఆడగుంటల్కి ఏం 'వస' తినిపించేరో గాని లంజకొడుకులూ—అళ్ళంతా మానేజుమంటుకే వంత పాటక్కై ఇదిన్నారు గాదు మావుఁ విజంగే గాడిదలవనోరండి ఆడగుంటలు. సూడండి ఎలాగుందో!''

"భలేగుందే!"

''భలేగుండడమేఁటి? మమ్మల్ని గాడిదలండమా!'' అనిపించింది కొండయ్యకి.

కొండయ్యకు ఆపరేషను థియేటర్లో వున్నట్టు లేదు. ఇంట్లో మంచం మీద పడుకొని కళ్ళు తెరవకుండానే—పెళ్ళాన్ని పక్కన పెట్టుకొని-పెళ్ళాంతో ముచ్చటిస్తున్నట్టుగా వుంది.

"ఏటో చెప్తావుగాని అసలు విషయం-సమ్మె ఏటయ్యిందో చెప్పేవు గాదు కొండయ్యా.''

''ఔనఁడి అసల సంగతే ఒగ్గేసినాం' సమ్మె సేత్తున్నాం అని సెప్పేను గదండి' ఇక ఇనండి సమ్మె వారం రోజులు జరిగినా యమ్‌డీ గాడు 'నేను గాడిదలన్లేదు మొర్రో' అని నెత్తి కొట్టుకున్నాడు. మా కంపినీ వాళ్ళు నా కొడుకుల్లాంటోళ్ళు. అళ్ళనెందుకంటా నన్నాడు. అని దానికి ఎందుకు చ్ఛెమాపణ చెప్పాలన్నాడు. చ్ఛెమాపణ చెప్పనూ అన్నాడు ఆఖరికి ఈ కేసు డిల్లీ వర్కూ పోనాదండి.... సూడండి! ఒవులుకుందే దన్ను అళ్ళకుంటాది—ఆడు యమ్‌డీ అన్నాక ఆడికి బోల్డు దన్నుండక పోద్దా? ఆ తరువాత

అక్కణ్నుంచి పనీ పాట లేని మంత్రి ఒకడొచ్చేడండి. వచ్చి గొడవని 'కామఫ్' చేస్పేడండి. సమ్మె సడను బ్రేకు ఏసినట్టు సడనుగా ఆగిపోనాదండి, ఎందు కాగి పోనాదంటే....''

''ఎందుకు?''

''ఇనండి మరి. మా పెసిడెంటు ఎదవ యమ్ డీ ఎదవకాడ కూడా లంచం తిన్నా టండి. ఎందుకు తిండండి ఎదవ లంజ కొడుకు! యమ్ డీనీ, రామన్‌నీ పిల్లిల్ని సేసి—ఆళ్ళ దగ్గర రొట్టెల్లాంటి డబ్బుని తినేసుంటాడండి కోతి లంజకొడుకు.... అపుడు మాతో ఏటన్నాడెరికాండి 'మన ఇనయం డిల్లీదాక ఎల్లింది. డిల్లీ మంత్రి ఇనయామంతా అర్థం చేసుకుండు.... యమ్ డీ సంగతి తప్పక అంతు సూత్తా నన్నాడు. వారం రోజులు యమ్ డీ ని గజగజ లాడించేవు. ఇక మీదట ఆడు గాని, మరెవుడు గాని నోరు పారేసుకో లేడు, మీ అంద దండలు వల్లె సమ్మె ఇజయం సాదించింది. ఇజయం సాదించేం గనకే వారం రోజుల జీతం కంపినీ ఇచ్చే స్తుందన్నాడండి డాట్రు బాబూ! జీతం ఇచ్చేయడవంటే ఏటెరుకాండి? మా 'ఎర్న్డు లీవు'ని కోసుకొని! అదండి ఆ లంజకొడుకు సేసిన వుపకారం! మావుం ఇంకా గొడవెడ్తే ఏటన్నాడెరికాండి.... నెల్రోజుల్లో యమ్ డీ కంపినీ నుంచి ఎల్లిపోతాడు. ఆడెళ్ళకపోతే నానెళ్ళిపోతా నన్నాడు-చప్పట్లు మద్దెన. ఏదీ? నెలయ్యీ ఆర్నెల్లయింది. ఆడూ ఎళ్ళేదు. ఈడూ ఎళ్ళేదు. పెసిడెంటుగాడు అంత మాయ లంజకొడుకండీ!''

''అలాంటప్పుడు వాణ్ని దించేసి మరోణ్ని ఎన్నుకొండయ్యా!''


''అలాగే అనుకున్నావండి, కాని డాట్రు బాబూ! అకుల్నాకే పెసిడెంటు లంజకొడుక్కి—ఆడి మూతుల్నాకే

## షైలాక్ సిస్టర్

● సంతానం లేని ఐశ్వర్యవంతురాలైన ఒక విధవ బ్యాంకు లోంచి డబ్బు తీసుకొని బైటికి వచ్చింది. వర్షం బాగా కురుస్తోంది. టాక్సీలో వెళ్తే ఖర్చవుతుందేమోనని ఒక నిమిషం ఆలోచించింది. ఆ తరువాత 'నేను చచ్చాక నా వారసులు ఎలాగూ కార్లల్లో తిరుగుతారు. మరి నాకేం ఖర్మ?' అనుకొని వెంటనే టాక్సీని పిలిచింది.

కక్కుర్తి లంజకొడుకులు కొంత మంది న్నారండి. ఆళ్ళు కుక్కలకన్నా అద్దోన్న వండి ఆళ్ల యూనియను జనలు సెక్రటరీ కమిటీ మెంబర్లూ. కొంత మంది వర్కర్లూనూ. కమిటీ మెంబర్లల్లో ఇద్దరు పెసిడెంటుని తిట్టి యూనియన్నుంచి రాజినామా చేసేరండి మరి ఆలు రాజినామా సేస్సేయడం సరిగా డబ్బులు అందకో, ఆళ్ళ మాయలు నచ్చకో మనకు తెల్దండి. కాని అప్పుడేనండి అన్నీ బయటకొచ్చినాయి. ఇదంతా రాఘవన్‌గాడు నడిపిన నాటకమనీ, యమ్ డీ అసలు గాడిద్దనలేదనీ, గాడిద్దనక పోయినా యమ్ డీ కాడ ఆడు లంచం కొట్టేసాడనీ...మొత్తాని కేటంటే మాలో మాకు తగాదాలూ, గ్రూపులూ వచ్చేసినాయండి. కమ్మోలంతా ఒక పార్టీ. రెడ్లంతా ఒక పార్టీ. బాపనోలంతా ఒక పార్టీ.. ఇలా కులాలు పారిటీలండి — అందులో మళ్లా పార్టీలు! కిష్టాజిల్లా పార్టీ. గోదారిజిల్లా పార్టీ. శ్రీకాకుళంజిల్లా పార్టీ.... ఇలా జిల్లాలు పార్టీలు! సూడండి ఎలాగుందో! కొన్ని పార్టీలు ఎలక్షను కావాలంటే మరికొన్ని పార్టీలు కానక్కరలేదంటున్నాయి. అంసేత మాలో మావు తిట్టుకోడాలు, కొట్టుకోడాలు సాగిత్తున్నావండి. ఇదే అదననుకొని మానేజిమంటు లంజకొడుకులు ఎన్ని ఇబ్బందులు పెట్టాలో అన్ని ఇబ్బందులు పెడుతున్నారండి. ఆకరికి కొంత మంది పెసిడెంటు గాడి కాడకెళ్ళి - ఆడికి రెండు సేతుల్తో దండం ఎట్టి 'రచ్చించు రామా ప్రెభో!' అన్నాం. కనీసం 'స్టే' తీసుకు రమ్మన్నామ్ 'ఓ తప్పకుండ' అన్నాడు మాయలోడు కాని 'స్టే' తేవాలంటే డబ్బుతో పనన్నాడు. మరి డబ్బు ఏదీ అన్నాడు. ఎంత డబ్బు తిన్నా డబ్బు డబ్బు.... అంటాడు ఎధవ లంజకొడుకు. ఆలమ్ముకుండు డబ్బుని కని, ఆ యెనక ఆణ్ని కన్నాదిలాగుంది. అపుడు సమ్మెకు వసులు సేసిన రెండు వేలు ఏటి సేశేవురా కొడకా అంటే ఆ సొమ్మంతా సమ్మెకే అయిపోనాదంటున్నాడు. ఐతే లెక్కలు సూపించవ్ అంటే సెక్రటరీ నడుక్కోమంటున్నాడు. సూడండి ఆడి గడుసుతనం ...సెక్రటరీ నడిగితే లెక్కలు సూపించేదాక ఆగమంటున్నాడు. అరె ఏం చేశారంటే అలాగే అంటున్నాడు కక్కుర్తి లంజకొడుకు. మాపేరిద్దరు అలాగుందని నెత్తులు బాదుకొని - పాకిత్తాన్ మేర యుద్దానికి అన్ని పారిటీలు కలసి నిలబెట్టినట్టు-మా కులాల పారిటీలు, జిల్లాల పారిటీలు ఏకవయ్యి ఒకొక్కళ్ళవి రెండేసి రూపాయలు చందా మళ్ళీ ఇవ్వటానికీ, ఆడు కోర్టుకెక్కి 'స్టే' తీసుకు రాటానికి నిర్ణయం సేసుకున్నామండి ఆ లంజకొడుకు గోతులో ఉన్న మమ్మల్ని మట్టేసి కప్పేయకుండా, పైకి లాగి రచ్చిత్తాడనే నమ్మకత నప్పుడండి. కాని దాట్రు బాబూ! ఇది సూ శేరు గారు. అసలాడు...."

"ఎస్....అపరేషన్ ఈజ్ ఓవర్ ...




సింహాచలం (కంపౌండరు)! కొండయ్యని బెడ్డు మీదకు తీసుకెళ్ళు ... మేరీ (తెల్ల నర్సు)! మరో ఆపరేషన్ కేసు వుంది గదూ? పేషంటు రెడీగా వున్నాడా?.... తీసుకురా! క్విక్... పరవాలేదు - లెగు కొండయ్యా! నడవగలవు. సింహాచలం! ఇతన్ని తీసుకెళ్లు....'' అని డాక్టరు రామారావు చేతులు కడుక్కోడానికి బేసిన్ దగ్గరకెళ్ళి పోయేడు.

సడెన్‌గా కొండయ్య కళ్లు తెరుచుకొని రెప్ప వేయడం మర్చిపోయేయి. నిరాటంకంగా వాగుతున్న నోరు వాగుడు ఆపేసినా - నోరు మూసుకోకుండా పెద్దగా సాగిపోయి పెద్ద సున్నాలా గుండ్రంగా పోయింది.

ఆ రాత్రి— ప్రతీ రాత్రి లాగే ఆ పెద్ద హోటల్లో— ఎయిర్ కండిషన్ గదిలో డాక్టరు రామారావు, చైర్మన్, ప్రెసిడెంటు, మరో ముగ్గురు ఆఫీసర్లు చుట్టూ కూర్చొని పంచుకున్నారు. వాళ్ళమధ్య రకరకాల రూపాయల నోట్లు, కోడి గుడ్లులూ, మూడు బుడ్లులూ, ఆరు గ్లాసులూ వున్నాయి.

కొండయ్య సంగతి రామారావు అక్కడేమి చెప్పలేదు. రామారావులో గొప్ప గుణం ఏమిటంటే—అదే ... ఎక్కడ విషయం అక్కడే మరిచి పోతాడు. *